## నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక: 05 | సంపుటి:3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 2-7-2026 | పేజీలు: 8 | వెల: రూ.5.00


### నీలగిరి నిత్యపద్యం ఆటవెలది

గుడికి వెళ్ళుటకును కుదరలేదని చింత
వలదు నెపుడు గూడ వసుధయందు
పరుల సేవ సేయ పరమాత్మ మెచ్చుచు
వరములిచ్చునిదియె మరచిపోకు

మీ విజయప్రసాద్
నలుమాసు తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్)
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్‌లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
మండల రిపోర్టర్‌లు
- క్రైమ్ రిపోర్టర్‌లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్‌లు కావలెను.
వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909.


# విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర?

- ఎమ్మెల్యేలకు రూ.35 కోట్ల ఆఫర్ ఆరోపణలు
- 15 మంది ఎమ్మెల్యేల రాజీనామాల ద్వారా ప్రభుత్వం పడగొట్టే యత్నమని ప్రచారం
- ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్ ఇచ్చారన్న ఆరోపణలతో ముగ్గురి అరెస్ట్
- డీఎంకే నేత సెంథిల్ బాలాజీ పేరు ప్రస్తావనకు రావడం రాజకీయంగా చర్చనీయాంశం
- ఆరోపణలను డీఎంకే ఖండిస్తూ.. ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని సవాల్



# దోహా చర్చల వేళ అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

- శాంతికి సిద్ధం.. యుద్ధానికీ రెడీ!
- శాంతి చర్చలకు ముందే యుద్ధ నినాదం
- అణు హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- లెబనాన్ సార్వభౌమత్వానికి ఇరాన్ డిమాండ్

ఖతార్ రాజధాని దోహా వేదికగా అమెరికాతో కీలకమైన చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అగ్రరాజ్యానికి ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాము దౌత్యపరమైన శాంతి చర్చలకు కట్టుబడి ఉన్నామని, ఒకవేళ ఈ చర్చలు విఫలమై, ఇచ్చిన మాట తప్పితే మాత్రం 'యుద్ధానికి కూడా సిద్ధమే'నని ఇరాన్

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించటమే

# కూటమి లక్ష్యం

- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శమన్న ముఖ్యమంత్రి
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు వ్యాఖ్య
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు అని ఆగ్రహం
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు చేస్తున్నారన్న సీఎం
- నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టానికి అనుగుణంగానే సుపరిపాలన అందిస్తున్నామని, ప్రజల జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో బుధవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రజలు చూపిస్తున్న అమితమైన అభిమానం చూస్తుంటే, పడుతున్న కష్టమంతా మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అత్యంత అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో

- మిగతా 2వ పేజీలో





# ఏఐతో ట్రాఫిక్ నిర్వహణ

**హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్టు అమలు సీఎం సమక్షంలో అనలాగ్ ఏఐ, మేఘా ఇంజనీరింగ్ మధ్య ఎంఓయూ**

హైదరాబాద్: దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్, దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే అనలాగ్ ఏఐ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకున్నాయి. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అనలాగ్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మేఘా ఇంజనీరింగ్ ఎండీ పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ సిగ్నళ్లను ఏఐ సాంకేతికతతో అనుసంధానించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ట్రాఫిక్ రద్దీకి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సిగ్నళ్లు పనిచేసే విధానాన్ని తీసుకురావాలని కోరారు. భవిష్యత్తు తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక

- మిగతా 2వ పేజీలో



# రైతు భరోసా నిధులు జమ

- 10.68 లక్షల మందికి లబ్ధి
- రూ.1,590.02 కోట్లు జమ
- డీబీటీ ద్వారా ఖాతాల్లోకి నిధులు
- ఇప్పటివరకు రూ.4,072.04 కోట్లు విడుదల
- 54.96 లక్షల మంది రైతులకు లబ్ధి

2లో



# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ట్రక్కును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

మంటలు చెలరేగి ఎనిమిది మంది ప్రయాణికుల మృతి

# పాలనపై చర్చకు సిద్ధం..

- సమయం, తేదీ, స్థలం, టాపిక్ డిసైడ్ చేస్తే చర్చకు సిద్ధం
- సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- అప్పులు, చెల్లింపుల లెక్కలన్నీ అబద్ధాలే..
- కాగ్, ఆర్బీఐ చెప్పేదానికి సీఎం, డిప్యూటీ సీఎం చెప్పే వాటికి పొంతన లేదు
- రాష్ట్రాధినేతగా ఉంటూ రాష్ట్రాన్ని కించపర్చేలా మాట్లాడటం మొదటిసారి చూస్తున్నా
- రేవంత్ మానసిక స్థితి బాగా లేదేమో..
- సీఎంకు దమ్ముంటే మద్య నిషేధం విధించాలని డిమాండ్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతి సవాల్ చేశారు. అప్పులు, పాలనా వైఫల్యాలు, రైతుల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ఆర్థిక పరిస్థితి దేనిపైనైనా సరే చర్చకు వరంగల్ చౌరస్తానా? అశోక్‌నగర్ చౌరస్తానా? అసెంబ్లీ, ప్రెస్‌క్లబ్, కొత్తగా రూ.200 కోట్లతో కట్టుకున్న సీఎం ఇంద్రభవనంలో అయినా చర్చకు సిద్ధమని అందుకు తేదీ, సమయం, ప్రాంతం సీఎం చెప్పాలని ఏ టాపిక్ అయినా సరే చర్చకు సిద్ధమని, ప్రభుత్వం వైఫల్యాలను గణాంకాలతో

- మిగతా 2వ పేజీలో

# వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'.. చూసుకుందాం: జగన్

- రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన వైఎస్ జగన్
- నేను వెళ్లిన నాలుగురోజులకు గానీ అరెస్టులు చేయలేదు.. శవాన్ని మాయం చేసినట్టుగానే
- సీసీపుటేజి కూడా మాయం.. మరి విజయవాడలోని పబ్లిక్ ప్లేస్‌లలో పుటేజి ఏమైంది?
- క్లౌడ్ సర్వర్‌లలో 90 రోజులపాటు ఉండాల్సిన ఫుటేజి ఎక్కడ?
- పోలీసు అధికారుల ఫోన్లు, మెసేజ్‌లు, కాల్ రికార్డ్స్ ఎందుకు పరిశీలించడం లేదు?
- ఆ తల్లి వేదన పడుతూ పెట్టుకున్న అర్జీలకు విలువ లేదా?



2లో

# ఆధారాలు లేని ఆరోపణలు సహించం..

- సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!
- వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయొద్దని పవన్ హెచ్చరిక
- ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టం
- సైబర్ వేధింపుల బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ఆధారాలతో ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు



2లో

# పాలనపై చర్చకు సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

నిరూపించకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి విరమించుకుంటానన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వివేకానంద తదితరులతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి నల్లగొండ సభ, శిల్పకళావేదిక సభలో బీఆర్ఎస్, కేసీఆర్‌ను విమర్శించడంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అప్పులకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పే సంఖ్యలో తేడాలున్నాయని, వీరిద్దరూ చెప్పే దానికి పార్లమెంట్‌లో వీరి చీకటి మిత్రుడు రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు కేంద్రం కాగ్, ఆర్‌బీఐ నుంచి తీసుకొని ఇచ్చిన లెక్కలకు చాలా తేడాలున్నాయన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే నాటికి ఉన్న అప్పులు రూ.72 వేల కోట్లు అయితే.. తాము దిగిపోయేనాటికి ఉన్న అప్పులు మొత్తం రూ.3.5 లక్షల కోట్లు అని, తమ పదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.2.78 లక్షల కోట్లు అని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతులకు రూ.1.75 లక్షల కోట్లు వ్యయం చేశారంటే.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.1.56 లక్షల కోట్లు వ్యయం చేశారంటున్నారని, ఇద్దరి మధ్య ఐదు నిమిషాల వ్యవధిలోనే రూ.20 వేల కోట్ల తేడా చెబితే ఎవరిని నమ్మాలని ప్రశ్నించారు. నెలకు అప్పులు, అసలు కింద ఈ ప్రభుత్వం చెల్లిస్తున్నది రూ.2,500 కోట్లలోపు ఉంటుందని కాగ్ నివేదిక చెబుతుంటే.. వీరు బయట మాత్రం రూ.6,000 కోట్లు చెల్లిస్తున్నారని అన్ని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపీడి వల్లనే తెలంగాణ దివాలా తీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి భావదారి?రద్యంతో మాట్లాడుతూ రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. దివాలా, ఎయిడ్స్ రోగి, కేన్సర్ పేషెంట్ అంటూ తాను పాలించే రాష్ట్రం గురించి ఏ ముఖ్యమంత్రి ఇంత నీచంగా మాట్లాడరన్నారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదు అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి, మరి 72 సార్లు ఎందుకు ఢిల్లీకి వెళ్లాడో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాటలు చూస్తుంటే ఆయన మానసిక స్థితి సరిగ్గా లేదని, ఆయనకు మానసిక జబ్బు ఉందేమో అన్న అనుమానం వస్తుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిందని, అట్లాంటి పరిపాలనకు సంబరాల పేరిట బలవంతపు కార్యక్రమాలు చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. మొన్నటికి మొన్ననే సంపూర్ణంగా రైతుబంధు వేస్తాను..అందరికీ ఇస్తాను అని చెప్పి కేవలం ఒక ఎకరానికి ఇచ్చి, ఒక్కొక్క ఎకరానికి డబ్బులు వేసిన ప్రతిసారి సంబరాలు చేసుకుంటూ ఉత్త మాటలు చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతులు, విద్యార్థులు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ఎవరికీ డబ్బులు లేవు కానీ... రాహుల్‌గాంధీకి మాత్రం వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తానంటూ రేవంత్ చెబుతున్న తీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. రేవంత్‌రెడ్డి పాలన మాత్రం పాతాళానికి పడిపోతుందని చెప్పారు. అది రాష్ట్ర ఆదాయం అయినా కావొచ్చు...రియల్ ఎస్టేట్ రంగం కావొచ్చు...చివరకు వాహనాల రిజిస్ట్రేషన్లు జీఎస్టీ వసూలు ఇలా ప్రతి ఒక్క రంగంలో మందగమనం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో మిగిలింది మందగమనం, మందు గమనం తప్పించి ఇంకేమీ లేదన్నారు. రేవంత్‌రెడ్డి ఈరోజు రాష్ట్రంలో లిక్కర్ గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుతున్నారన్నారు. నిజంగానే రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించాలని, మద్యం అమ్మకాలను నిషేధించాలని కేటీఆర్ సవాలు విసిరారు. ధాన్యం ప్రతి గింజా కొంటాం..తాము సేకరించిన ధాన్యం కేంద్రం కొనుగోలు చేయకపోతే కేంద్రంపై పోరాడుతాం అన్న సీఎం రేవంత్‌రెడ్డి..ఇప్పుడు కేంద్రం ఎంత కోటా ఇస్తే అంతే కొంటాం అంటూ నాలుక మడత తిప్పారని కేటీఆర్ విమర్శించారు.

## దోహా చర్చల వేళ అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

పార్లమెంట్ స్పీకర్, చర్చల ప్రధాన ప్రతినిధి మహమ్మద్ బాగెర్ గాలిబాఫ్ స్పష్టం చేశారు. శుద్ధిచేసిన యురేనియంతో కూడిన తమ దేశ అణు హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అది ఇరాన్ విధించుకున్న 'రెడ్ లైన్' (లక్ష్మణ రేఖ) అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలోని కొన్ని కీలక నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు తాము తదుపరి దశకు వెళ్లబోమని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా లెబనాన్‌లో యుద్ధాన్ని ముగించి, దాని సార్వభౌమత్వాన్ని కాపాడటం, ఇరాన్ చమురు ఎగుమతులు, అలాగే వ్యూహాత్మక హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల భద్రత వంటి అంశాలపై పట్టుబట్టింది. గతంలో 2015 నాటి అణు ఒప్పందం విషయంలో అమెరికా ఇచ్చిన హామీలను ఉల్లంఘించిన తీరును గాలిబాఫ్ ఈ సందర్భంగా విమర్శించారు. లెబనాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య సంబంధాల సాధారణీకరణ కోసం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రయత్నిస్తున్నారని, ఇది ప్రస్తుత అవగాహన ఒప్పందానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. అమెరికా విధించిన ఆంక్షలు (బ్లాకేడ్) తొలగిపోయిన తర్వాత తమ దేశ చమురు ఎగుమతులు పెరిగాయని, ప్రస్తుతం 40 మిలియన్ బారెళ్లకు పైగా చమురును ఎగుమతి చేస్తున్నట్లు గాలిబాఫ్ వెల్లడించారు. ఖతార్ విదేశాంగ మంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మధ్యవర్తిత్వ చర్చలలో అమెరికా అధికారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లు కూడా పాల్గొంటున్నారు. అవగాహన ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతోనే ఈ దోహా చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇరాన్ ఒకవైపు చర్చలకు వస్తూనే.. మరోవైపు సైనికపరంగా యుద్ధానికి సై అనడం అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

## ఏఐతో ట్రాఫిక్ నిర్వహణ

సదుపాయాలు,ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి అనలాగ్ ఏఐ, మేఘా ఇంజనీరింగ్ భాగస్వామ్యంలో చేస్తున్న ప్రయత్నాలను ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, కిప్‌మాన్ సీఎంకు వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా నియంత్రణకు చర్యలు తీసుకోవడం, నీటి లీకేజీని గుర్తించి పైపులైన్ల మరమ్మతుల నిర్వహణకు ముందస్తు సూచనలు చేయడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వాడకం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వడం వంటి కాగ్నిటివ్ సిటీ సదుపాయాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను అనలాగ్ ఐఏ సీఈఓ కిప్‌మాన్ రేవంత్‌రెడ్డికి వివరించారు. నగర సమస్యల సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. నగరంలో అడ్వాన్స్‌డ్ ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫార్మ్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. సెన్సార్లు, రొబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ పరికరాల వినియోగంతో సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే నగర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణాల అవసరాలకు తగ్గట్లు ప్రభుత్వాల పనితీరు సామర్థ్యం పెంపు, పౌర సేవల మెరుగుదల, డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళిక తయారీకి అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఎలా దోహదపడుతుందో ఇరు సంస్థల ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఎం.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ బి.అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆధారాలు లేని ఆరోపణలు సహించం..

సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒకరి హక్కులను మరొకరు హరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును స్వాగతిస్తామని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సహించబోమని స్పష్టం చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ అన్నారు. వ్యక్తిగత దూషణలు, చంపేస్తామని బెదిరించడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాజస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

జైపూర్: విలాసవంత స్లీపర్ కోచ్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల బతుకులు తెల్లవారుజామున తెల్లారిపోయాయి. ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ నుంచి బయల్దేరిన బస్సు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరానికి వెళ్తూ మార్గమధ్యంలో రాజస్తాన్ గుండా ప్రయాణిస్తుండగా ప్రమాదానికి గురై బుగ్గిపాలైంది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో ఇద్దరు తలకు తీవ్రమైన గాయాలతో ప్రాణాలు కోల్పోయారు. 24 మంది గాయాలపాలయ్యారు. వీరిలో 14 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. రాజస్తాన్‌లోని దౌసా జిల్లాలోని కోల్వా పోలీస్‌స్టేషన్ పరిధిలో ధనావ్దా ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ప్రయాణికులున్న ఒక ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు రోడ్డు దాటి పక్కకు వెళ్లి మంటల్లో చిక్కుకున్నాయి. "వేగంగా ఢీకొనడంతో బస్సులోంచి నా భార్య ఎగిరిపడి ట్రక్కు, బస్సు మధ్యలో ఇరుక్కుని నా కళ్లముందు మంటల్లో కాలిపోయింది"అని ఒకతను ఏడుస్తూ చెప్పారు. "మేం జమ్మూకశ?మర్‌లో వైష్ణోదేవి ఆలయాన్ని దర్శించుకుని తిరిగొస్తున్నాం. ముందున్న ట్రక్కును బస్సు వేగంగా ఢీకొనడంతో మంటలొచ్చాయి. నా భర్త జాడ తెలీడంలేదు"అని ఒకావిడ కన్నీటిపర్యంతమయ్యారు.

## వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'.. చూసుకుందాం: జగన్

అమరావతి: "రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా(చట్టం) పక్కకు పోయి మొత్తం 'రూల్ ఆఫ్ ఫియర్'(భయం) రాజ్యమేలుతోంది. పోలీస్ స్టేషన్లకు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో సన్నగిల్లిపోయింది. ఇక్కడ జంగిల్‌రాజ్ పాలన సాగుతోంది." అంటూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఎదురు లేదని, తామేం చేసినా చెల్లుతుందన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహారశైలి ఉందని, రాష్ట్రంలో న్యాయం, ధర్మం గాడితప్పాయని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు తాను చేస్తున్న దోపిడీ, అవినీతి, దుర్మార్గపు పాలనతో పాటు, తాను మోసం చేసిన సూపర్ సిక్సులు, సూపర్ సెవెన్లపై ప్రశ్నించేవారి గొంతు నొక్కడం కోసం చట్టాన్ని, పోలీస్ వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకుని దారుణంగా వ్యవహరిస్తున్నారని ఎత్తిచూపారు. సాయికృష్ణ లాకప్‌డెత్, శవాన్ని మాయం చేయడం, పోలీసుల వేధింపులతో క్రాంతికుమార్ ఆత్మహత్య రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితులకు అద్దం పడతాయని అన్నారు. చివరకు తాను వెళ్లి సాయికృష్ణ కుటుంబాన్ని కలిసే వరకు, ప్రభుత్వంలో చలనం రాలేదని, దాదాపు 46 రోజుల పాటు గోప్యంగా ఉంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నాయి కాబట్టే అంటున్నాం.. "హే రామ్.. సేవ్ ఆంధ్ర" అని జగన్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను చంద్రబాబు సర్కార్ ఆయుధంగా మార్చుకుని.. వ్యవస్థలను దిగజార్చి సాగిస్తున్న భీతావహపాలనను సాక్ష్యాధారాలతో సహా ఎత్తిచూపుతూ కడిగిపారేశారు. మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఏమన్నారంటే..

### రాష్ట్రంలో భయం రాజ్యమేలుతోంది..

"రెండేళ్ల క్రితం వరకు ఏ ఇంట్లో అయినా.. సంక్షేమం, అభివృద్ధి, విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిపాలనా రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలు, ప్రజలకు చేసిన మంచి గురించి చర్చ జరిగేది. కానీ నేడు ఏ ఇంటికి వెళ్లినా రెడ్ బుక్ రాజ్యాంగం, కస్టోడియల్ డెత్స్, చనిపోయిన తర్వాత శవాలను మాయం చేయడం, చంద్రబాబు చేసిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలు, ఆయన చెబుతున్న అబద్ధాలు, చేస్తున్న టాపిక్ డైవర్షన్లు, ప్రజలకు పొడుస్తున్న వెన్నుపోట్లపైనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే? చట్టం, న్యాయం (రూల్ ఆఫ్ లా) పక్కకు పోయి భయం(రూల్ ఆఫ్ ఫియర్) రాజ్యమేలుతోంది. పోలీస్ స్టేషన్లకు వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం ప్రజల్లో పూర్తిగా సన్నగిల్లిపోయాయి. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయి. చంద్రబాబు చేస్తున్న దోపిడీ, అవినీతి, దుర్మార్గపు పాలన, తాను చేసిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలు, ఎన్నికలప్పుడు ఆయనిచ్చిన బాండ్ల గురించి ఎవరైనా ప్రశ్నిస్తే చాలు.... ఆ ప్రశ్నించే గొంతును నొక్కే కార్యక్రమం జరుగుతోంది. చట్టాన్ని, పోలీస్ వ్యవస్థను చంద్రబాబు తన చేతుల్లో తీసుకున్నారు..

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర?

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగిందంటూ సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ కుట్రను రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం భగ్నం చేసిందని, ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎన్‌డీటీవీ తన కథనంలో పేర్కొంది. ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. విజయ్ పార్టీకి చెందిన ఉతంగరై ఎమ్మెల్యే ఎన్. ఎలైయరాజా ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం బయటపడింది. అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని, అందుకు రూ.35 కోట్లు ఇస్తామని ఓ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి తనను సంప్రదించాడని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ విషయాన్ని బయటకు చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తొలుత చెన్నైలో ఒకరిని, అనంతరం కరూర్‌లో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో ఈ వ్యవహారానికి డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీతో సంబంధాలున్నట్లు గుర్తించినట్లు ఎన్‌డీటీవీ పేర్కొంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఈ ఘటనపై స్పందించిన తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్.. సెంథిల్ బాలాజీకి సన్నిహితులే ఈ కుట్రలో ఉన్నారని ఆరోపించారు. విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పలువురు ఎమ్మెల్యేలకు రూ.10 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఆఫర్లు ఇచ్చారని కూడా ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను డీఎంకే ఖండించింది. దర్యాప్తు వివరాలను లీక్ చేసి ప్రజల్లో తప్పుడు ప్రచారం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే అధికార ప్రతినిధి ఏ. శరవణన్ విమర్శించారు. తమ వద్ద ఆధారాలు ఉంటే సెంథిల్ బాలాజీని అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు.

## రైతు భరోసా నిధులు జమ

తెలంగాణలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ రెండో రోజూ కొనసాగింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం నిధులను డీబీటీ విధానంలో నేరుగా జమ చేసింది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులకు రూ.1,590.02 కోట్ల పెట్టుబడి సాయం అందనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 54.96 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా బదిలీ చేసినట్లు తెలిపింది. వానాకాలం సాగు ప్రారంభమైన వేళ ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఈ సాయం ఉపయోగపడుతుండటంతో రైతులు సాగు పనులను వేగవంతం చేస్తున్నారు.

## రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కలుపుతామని ఇచ్చిన హామీని మేము నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా తిరిగి నెల్లూరు జిల్లాలోనే విలీనం చేశాం. పరిపాలన అనేది ప్రజల అభీష్టం మేరకే సాగాలి తప్ప, పెత్తందారీ పోకడలకు ఇక్కడ తావులేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో సుస్థిరమైన మార్పు తీసుకురావాలన్నదే మా ధ్యేయం. సామాజిక బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన నిరుపేదలకు, ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులతో పాటు మొత్తం 28 కేటగిరీల లబ్ధిదారులకు పింఛను అందజేస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్లను పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,712 కోట్లు చొప్పున చెల్లిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టామని, ఎదురైన సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కేవలం రెండేళ్లలోనే అన్ని పనులూ పూర్తి చేశామని మేము చెప్పడం లేదు, కానీ ఒక మంచి శుభారంభం చేశాం. గత అవినీతి పాలనకు స్వస్తి పలికి, రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలనను స్థాపించాం. 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను నేరుగా ప్రజల చేతుల్లోకి తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో వంటి పథకాల ద్వారా అండగా నిలుస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. సంపన్న వర్గాలకు చెందిన 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా 'పీ4' కార్యక్రమాన్ని రూపొందించాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షల మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు సైతం మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

### రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా

"రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను కేంద్రాలుగా చేసుకుని మూడు రీజియన్లలో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. భవిష్యత్తులో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంది. రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో పాటు దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ అందుబాటులోకి రానున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్లతో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూడా భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు ప్రారంభం కాగా, త్వరలోనే మెగా ఫర్నిచర్ పార్కును కూడా ఏర్పాటు చేయబోతున్నాం.

RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
గురువారం 2-7-2026

# హనుమాన్ ఆలయంలో జూలై 2న విగ్రహ ప్రతిష్ఠాపన

**ఖానాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ ఆలయంలో జూలై 2న విగ్రహ ప్రతిష్టాపన జరగనుందని ఆలయ కమిటీ ప్రకటించింది. జూన్ 30 నుండి ప్రతిరోజు హోమాలు, కుంకుమార్చనలు, మహిళలచే ప్రత్యేక కార్యక్రమాలు, నిత్య అన్నదానం జరుగుతున్నాయి. ప్రతిష్టాపన రోజున ఆదిలాబాద్ యోగానంద సరస్వతి స్వామి, నందిపేట్ ముంగి రాములు మహారాజ్ హాజరవుతారు. అనంతరం పల్లకి సేవ ఊరేగింపు, మహిళల మంగళహారతులు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలు చక్రపాణి నరసింహమూర్తి యజ్ఞాచార్యులు, విష్ణు బొట్ల రాజశేఖర్ శర్మ, నిమ్మగడ్డ నాగరాజు, నిమ్మగడ్డ శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని కమిటీ తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

## వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ప్రారంభం



**ఖానాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఖానాపూర్ పట్టణంలోని ఏడో వార్డులో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. జెసిబి సాయంతో పిచ్చి మొక్కలు, మట్టి తొలగింపు పనులు నిర్వహించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్, సభ్యుడు రామ్ భీమన్న పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి 75.26 కోట్లు నిధులు మంజూరు

**ఖానాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారుల అభివృద్ధికి హం పథకం ద్వారా భారీగా నిధులు మంజూరయ్యాయి. ఆర్ అండ్ బి శాఖ నివేదిక ప్రకారం ఖానాపూర్ నియోజకవర్గానికి రూ.75.26 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో దిలావర్పూర్, నచ్చినలాపూర్, బెల్లాల్, ఖానాపూర్, తర్లపాడు ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రహదారి సమస్యలు పరిష్కారం కానున్నాయని అధికారులు తెలిపారు. ఈ నిధులతో రోడ్ల రూపురేఖలు మారి, రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

## రోడ్డు ప్రమాదాల నివారణకై 3డీ యానిమేటెడ్ పోలీసు వాహన నమూనాలు ఏర్పాటు




**పెద్దపల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న చర్యగా సుల్తానాబాద్ పోలీసులు 3డీ యానిమేటెడ్ పోలీసు పెట్రోలింగ్ వాహన నమూనాలను ఏర్పాటు చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రావు, ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నారాయణపూర్ క్రాస్‌రోడ్, ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలోని కాట్నపల్లి ప్రాంతంలో ఈ నమూనాలను అమర్చారు. అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని అధికారులు పేర్కొంటూ, వాహనదారులు దూరం నుంచే ఈ నమూనాలను గమనించి వేగాన్ని తగ్గించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి సమయంలో కూడా స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లు అమర్చినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వివరించారు. రాజీవ్ రహదారిపై తరచుగా జరిగే ప్రమాదాలను తగ్గించడమే ఈ చర్య లక్ష్యమని పోలీసులు తెలిపారు.

## మార్కెట్ యార్డు ఆధునీకరణకు కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలో ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న విజ్ఞప్తితో యార్డును సందర్శించిన కలెక్టర్, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కొరత, రహదారులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, షెడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలను పరిశీలించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొంటూ, యార్డు ఆధునీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు తమ ఉత్పత్తులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ షర్మిల, అర్బన్ తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, దొంతి గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్పీ భద్రత కుదింపు రాజకీయ కక్షలో భాగమే




**పెద్దపల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను తగ్గించడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షుడు మొలుమూరి శేఖర్ ఆరోపించారు. పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ క్రాటాంక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, అనంతరం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రవీణ్ కుమార్ ప్రజల ముందుంచుతున్నందుకే ఆయనను లక్ష్యంగా చేసుకుని భద్రతను తగ్గించారని శేఖర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి ప్రణాళికాబద్ధంగా ఆయనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రవీణ్ కుమార్ 26 సంవత్సరాలు పోలీసు అధికారిగా సేవలందించడమే కాక, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా వేలాది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చారని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా--ఈ, ఫోక్స్‌కాన్ కేసులపై ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే భద్రత తగ్గించిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఆయనకు కల్పించాల్సిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి నర్సయ్య, అరికిళ్ల ప్రసాద్, రవీందర్, నిరంజన్, మొలుమూరి వంశీ, నిఖిల్, అసంపల్లి రాకేష్, తిరుపతి, సదయ్య, సతీష్, శ్రీకాంత్, రాజేష్, పోచం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో షిఫ్టుల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




**గంగాధర, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సర్వే చేసింది. తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, బెంచీలు, ల్యాబ్లు వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించింది. ఖఈ సందర్భంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ, ఇలాంటి పరిస్థితుల్లో కళాశాలను షిఫ్టుల వారీగా నడపాలనే ప్రభుత్వ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని తీవ్రంగా ఖండించారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం నియంత్రించడంలో విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా షిఫ్టుల విధానాన్ని అమలు చేయడం దురదృష్టకరమని విమర్శించారు. గంగాధర కళాశాలకు అదనపు తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, బెంచీలు, ల్యాబ్లు వంటి మౌలిక వసతులను తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సెక్షన్‌లో సిబ్బంది కొరతపై తీవ్ర ఆవేదన



**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లి విద్యుత్ సెక్షన్‌లో తీవ్ర సిబ్బంది కొరతతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి లోపం తలెత్తినా గంటల తరబడి కరెంట్ నిలిచిపోతుందని స్థానిక కార్పొరేటర్లు వేముల కవిత, వాసాల రమేష్, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 6,500 కనెక్షన్లకు కేవలం ఒక్క అసిస్టెంట్ లైన్‌మెన్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని వారు లేఖలో పేర్కొన్నారు. వర్షాకాలంలో వరి నాట్లు ఎండిపోవచ్చని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అనేకసార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా ఖాళీ పోస్టులను భర్తీ చేసి సిబ్బందిని నియమించాలని జిల్లా కలెక్టర్, టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులను కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణంపై అవగాహన సదస్సు



**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్రజల బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు బట్ట బ్యాగులు అందజేసి, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు మున్సిపల్ కార్మికులకు చీరలు అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శివకాంత్, కార్యదర్శి బట్టు వినోద్, ట్రెజరర్ మెతుకు కృష్ణ చైతన్య, లయన్ లంబు సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు వంగల రవి గోపాల్, అప్పాల శ్రీనివాస్, మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 4న జరగనున్న సమైక్య సాహితి పురస్కారాల ప్రధానోత్సవం

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సమైక్య సాహితి ఆధ్వర్యంలో విశిష్ట పురస్కారాల ప్రదానోత్సవం జూలై 4న సాయంత్రం 5 గంటలకు ఫిల్మ్ భవన్, కరీంనగర్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ హాజరుకానున్నారు. విశిష్ట అతిథులుగా కఫిసో అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, వాస్తు--జ్యోతిష్య పండితులు గోవర్ధనగిరి అనంతాచార్యులు, నంది శ్రీనివాస్, సాహితీ గౌతమి అధ్యక్షుడు పాల్గొననున్నారు. ఆచార్య రజనిశ్రీ పురస్కారం నృత్య కళాకారుడు జె. రతన్ కుమార్‌కు, డాక్టర్ దారం నాగభూషణం పురస్కారం చరిత్ర పరిశోధకుడు కరిపె రాజ్ కుమార్‌కు, మాడిశెట్టి మల్లయ్య ఉపాధ్యాయ పురస్కారం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్ ఎస్. రఘుకు, రావికంటి రామయ్య గుప్త పురస్కారం పద్యకవి చంద్ర ప్రతాప్ కంతేటికి, సంపత్ కుమారాచార్య పురస్కారం మృదంగ కళాకారుడు నమిలికొండ వేణుగోపాల్‌కు ప్రదానం చేయనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ఘనంగా డాక్టర్స్, సీఏ, పోస్టల్ డే వేడుకలు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భగత్‌నగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, సీఏ డే, పోస్టల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్లు, పోస్టల్ సిబ్బందిని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్లు ప్రాణదాతలుగా అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, పోస్టల్ విభాగం ప్రజల్లో ఇప్పటికీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని, దేశ ఆర్థిక ప్రగతికి సీఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. భగత్‌నగర్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తోట భూమేశ్వర్, కార్యదర్శిగా వాసర్ల రామచంద్రం, కోశాధికారిగా వెంకటేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్, సురేష్ నారాయణ్, గాంధీ, సేనారెడ్డి, అంజయ్య, బచ్చు కుమార్, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో నానో ఎరువులపై అవగాహన సదస్సు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లి రైతు వేదికలో ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డి.ఎ.పి పై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్కో ప్రతినిధులు మాట్లాడుతూ నానో ఎరువులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందిస్తాయని, రవాణా సౌలభ్యం కలిగిస్తాయని, పర్యావరణాన్ని కాపాడుతాయని వివరించారు. రైతులను నానో ఎరువుల వినియోగం వైపు ప్రోత్సహించేందుకు నాలుగు బాటిల్స్ కొనుగోలు చేసిన 100 మంది రైతులకు ఉచితంగా చార్జింగ్ స్ప్రే పంపులు పంపిణీ చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఇఫ్కో ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# మహిళా డిగ్రీ కళాశాలలో అన్నా అక్క మెంటార్‌షిప్ కార్యక్రమం ప్రారంభం




**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్, కరీంనగర్‌లో టీచింగ్ ఇంటర్న్‌షిప్ ఆన్ ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందుతాయని, డిగ్రీ విద్యార్థులకు బోధనా అనుభవం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి అవుతాయని తెలిపారు. తొలి దశలో 182 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులను 12 ప్రభుత్వ పాఠశాలలకు పంపి ఇంటర్న్‌షిప్ ప్రారంభించారని చెప్పారు. ప్రతి విద్యార్థి వారానికి మూడు రోజులు, 15 రోజుల పాటు రోజుకు రెండు గంటల చొప్పున కోడ్‌మిత్ర డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా శిక్షణ అందించనున్నారు. మిగిలిన విద్యార్థులను కూడా తదుపరి దశలో మిగతా పాఠశాలలకు పంపి మొత్తం 35 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. నోడల్ అధికారులు డా. ఆర్. మొగిలి, డా. ఎం. కల్పనా, జె. స్వప్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారని ప్రిన్సిపాల్ అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ విజన్‌కు అనుగుణంగా యువతలో డిజిటల్ సామర్థ్యాలను పెంపొందించడం, పాఠశాల విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## యూనియన్ బ్యాంక్‌లో సిబ్బంది కొరతతో ఖాతాదారుల ఇబ్బందులు



**హుస్నాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ శాఖలో సిబ్బంది కొరత, మౌలిక వసతుల లోపంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 16 గ్రామాల ప్రజలు ఈ శాఖపై ఆధారపడుతుండగా, రోజూ వందలాది మంది సేవలు పొందడానికి వస్తున్నారు. అయితే సిబ్బంది తక్కువగా ఉండటంతో సేవలు ఆలస్యమవుతున్నాయి. మహిళలు, వృద్ధులు, కార్మికులు చిన్న మొత్తాల నగదు కోసం కూడా గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బ్యాంకు పనుల కారణంగా వ్యవసాయ పనులకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. ఫ్యాన్, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం, జమ--ఖర్చుల కోసం రెండు కౌంటర్లు లేకపోవడం వల్ల సేవలు మరింత మందగిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్య అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు స్పందించలేదని ప్రజలు ఆరోపించారు. తక్షణమే సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పన చేయాలని ఖాతాదారులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బ్యాంకు ముందు నిరాహార దీక్ష చేపడతామని అఖిల భారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపెల్లి సత్యనారాయణ హెచ్చరించారు.

## వర్షాల కోసం ప్రత్యేక పూజలు



**హుస్నాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ సామూహిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో దేవతల విగ్రహాలకు పూలాభిషేకం, జలాభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చెరువులు, వాగులు నీటితో నిండిపోవాలని, రైతుల శ్రమ ఫలించి పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని కోరుకున్నారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, పశుసంపద వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలువాల శంకర్, ఉపసర్పంచ్ కానవేణి జితేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డులు



**పెద్దపల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డు--2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సుమన్, అసిస్టెంట్ మేనేజర్ వినయ్, లీగల్ అడ్వైజర్ రవీందర్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమోటోలు అందజేశారు. గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయం కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజని దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వేగవంతం చెయ్యాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. పనులను చిన్న భాగాలుగా విభజించి సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పరిసరాలను పరిశీలిస్తూ సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక డంపులు స్వాధీనం



**మానకొండూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కొత్తపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో మింగని నరసయ్య ఇంటి సమీపంలో అనుమతులు లేకుండా నిల్వ చేసిన 15 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసి కొత్తపల్లి పోలీసులకు అప్పగించారు. అదే విధంగా మానకొండూరులో మరో ఇసుక డంపును గుర్తించి స్వాధీనం చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకం, నిల్వ, రవాణా చేసే వారిపై మైనింగ్ చట్టాలు సహా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదానికి గురైన ఎలక్ట్రిక్ బస్సు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ రెండవ ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సు బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ప్రమాదం తృటిలో తప్పింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో టీజీ--02 టీ 1741 నంబర్ గల బస్సులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన అధికారులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. వారి వేగవంతమైన చర్యలతో పెను ప్రమాదం తప్పింది.

## ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కవి పసుల రవికుమార్



**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన రవి కుమార్‌ను హెడ్ కానిస్టేబుల్, ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత, కవి పసుల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ మాట్లాడుతూ, పసుల రవికుమార్ అనాథలు, వృద్ధులు, వికలాంగులకు సహాయం చేస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న సేవలు ఎక్సైజ్ శాఖకు గర్వకారణమని అన్నారు. పసుల రవికుమార్ మాట్లాడుతూ, నిరుపేదలకు తోచినంత సహాయం చేయడం తనకు తృప్తినిస్తుందని పేర్కొన్నారు. పసుల రవికుమార్ కరీంనగర్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ కవి, రచయితగా అనేక అవార్డులు అందుకున్నారు.


## ప్రజల భద్రతకై సీసీ కెమెరాలు ఏర్పాటు



**హుస్నాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో ప్రజల భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత, రాజు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా వాహనాలు, ప్రజల రాకపోకలను పర్యవేక్షించే అవకాశం కలిగింది. ఈ నిఘా వ్యవస్థతో దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు, రోడ్డు ప్రమాదాలను అరికట్టడంతో పాటు శాంతిభద్రతలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, ఉప సర్పంచ్ బత్తుల శ్రీనివాస్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర,సోమశిల దేవస్థానాలను దర్శించుకున్న రాణి కుముదిని

**అమ్రాబాద్/కొల్లాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగాపురంలోని శ్రీశైల ఉత్తర ద్వారంగా పేరొందిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని దర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గణపతి పూజ, ఉమాదేవి కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను తెలుసుకున్న ఆమె పాపనాశనం జలధారల సౌందర్యాన్ని తిలకించి ఆలయం ఎంతో అందంగా ఉందని ప్రశంసించారు. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో జరిగింది. తదుపరి ఆమె దంపతులు సోమశిల క్షేత్రానికి చేరుకుని లలితా సోమేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఎంఆర్ఓ మాధవి, జిపిఓ కురుమయ్య శాలువాతో సత్కరించారు. ఈ సందర్శనలో అధికారులు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఆధునికరించిన ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో ఆధునికరించిన ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చే విధంగా పనిచేస్తోందని తెలిపారు. గత పాలనలో ఆర్టీసీ బస్టాండ్‌ను పట్టించుకోలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆధునికరణకు కృషి చేశానని పేర్కొన్నారు. బస్టాండ్‌లో సీసీ రోడ్డు, ఆధునిక మరుగుదొడ్లు, ప్రయాణికుల కోసం కుర్చీలు ఏర్పాటు చేయించామని, విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ కౌంటర్ కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో బస్టాండ్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు



**పాలకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాలకుర్తి మండల కేంద్రంలో గుంపుల రాజమ్మ అనే వృద్ధురాలిపై కోతుల గుంపు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఇంటి ముందు కూర్చొని ఉన్న ఆమెపై అకస్మాత్తుగా కోతులు దాడి చేయగా, స్థానికులు స్పందించి కర్రలతో వాటిని తరిమివేశారు. తీవ్ర గాయాలతో ఉన్న రాజమ్మను 108 వాహనంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, ఎన్నికల సమయంలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు విస్మరించారని గ్రామస్థులు ఆరోపించారు. ప్రజలను కోతుల బెడద నుండి రక్షించేందుకు పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## శాతవాహన అంతర్జాతీయ విద్యా ప్రమాణాల దిశగా కీలక అడుగు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యా ప్రమాణాల దిశగా కీలక అడుగు వేసింది. జర్మనీకి చెందిన ఓస్ట్‌ఫాలియా యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, పరిశోధనలు, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారం పెరుగుతుందని ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ తెలిపారు. ఆధునిక పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలలో ఈ భాగస్వామ్యం ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి నిరంతరం శ్రమిస్తున్న ఉపకులపతికి రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓఎస్‌డీ డా. హరికాంత్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికునికి తీవ్రగాయాలు



**సుల్తానాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో గున్నాల శ్రీహరి అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి కిందపడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదం జరగగా, స్థానికులు వెంటనే స్పందించి ఆయనను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన శ్రీహరిని గీత కార్మిక కార్పొరేషన్ లేదా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఘటన సమయంలో స్థానికులు ఆయనకు అండగా నిలిచారు.

## మైనర్‌పై అత్యాచారం-పోక్సో కేసు నమోదు

**కరీంనగర్ రూరల్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన కరీంనగర్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. ముగ్దుంపూర్‌కు చెందిన బాలికతో పరిచయం ఏర్పరుచుకున్న ఆటో డ్రైవర్ మురళీ కృష్ణ, పలుమార్లు తన ఇంటికి తీసుకెళ్లి మోసపూరితంగా లోబరుచుకున్నాడు. జూన్ 29న బస్సు కోసం వేచి ఉన్న బాధితురాలిని బలవంతంగా తీసుకెళ్లి పెద్దపల్లి జిల్లా నీరుకుళ్ల గ్రామంలోని ఆలయం వద్ద అసభ్యంగా ప్రవర్తించి, చెట్టు సమీపంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఓటర్ ఎన్యూమరేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు

**సుల్తానాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా, సేకరణ త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎలిగేడు మండలంలో, సుల్తానాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో జరుగుతున్న నమోదు ప్రక్రియను, రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో భూముల సర్వేను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎవరూ జాబితా నుండి మినహాయింపుకి గురికాకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో తాసిల్దార్లు యాకన్న, బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబంధిత బిఎల్‌ఓలు పాల్గొన్నారు.







## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల తీవ్ర విమర్శలు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ బారాసా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతూ మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, రేవంత్ ప్రభుత్వం రాజకీయాల కోసం నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి రైతులకు నీళ్లు అందించారని, ఇప్పుడు రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గంగుల కమలాకర్ మాట్లాడుతూ తనపై పెట్టిన కేసులకు భయపడనని, కార్యకర్తలకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, అక్రమ కేసులను భవిష్యత్తులో ఎత్తివేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కు పరిరక్షణకు క్షేత్రస్థాయిలో నిఘా అవసరమని హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

### వైద్యులు కనిపించని దేవుళ్ళు

**హైదరాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రతి సంవత్సరం జూలై 1న ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లోని కిడ్ జీ ప్రీ స్కూల్లో పీఆర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రొద్దుటూరి వెంకన్న గుప్త జ్ఞాపకార్థం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త మాట్లాడుతూ, "వైద్యులు కనిపించని దేవుడులు. మనకు జన్మనిచ్చే దేవుడు కనిపించకపోయినా, మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుడు మన కళ్ల ముందే ఉంటాడు. ఆయన ప్రతి రోగికి పునర్జన్మ ప్రసాదిస్తాడు" అని అన్నారు. వైద్యుల సేవలకు గుర్తింపుగా, ప్రపంచంలోనే అత్యంత గొప్ప వైద్యుడు,



బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జ్ఞాపకార్థంగా ఆయన జయంతి, వర్ధంతి రోజైన జూలై 1న ప్రతి సంవత్సరం నేషనల్ డాక్టర్స్ డే జరుపుకుంటున్నట్లు వివరించారు. కీర్తిశేషులు ప్రొద్దుటూరి వెంకన్న గుప్త జ్ఞాపకార్థం ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పీఆర్జీ ఫౌండేషన్ సభ్యులు ప్రొద్దుటూరి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆటో-బైక్.. యువకుడి దుర్మరణం

**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడు మాడుగుల మండలం ఫకీరతండాకు చెందిన మల్లేష్ (28)గా గుర్తించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్ ద్విచక్ర వాహనంపై ఆమనగల్లు నుంచి స్వగ్రామమైన ఫకీరతండాకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు మల్లేష్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టగా, అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా, ఫకీరతండా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజేందర్

**రామడుగు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామడుగు మండల తహసీల్దారుగా దాసరి రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందించారు. తిరుమలాపూర్ గ్రామంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దళిత సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరగా, రాజేందర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తడగొండ సత్యరాజ్ వర్మ, మున్నూరు కాపు సంఘం యువజన అధ్యక్షుడు పాదం వెంకటేష్ పటేల్, ఆదర్శ రైతు జమీందార్ పి. శంకరయ్య పటేల్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తడగొండ గడిల కనకయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని సీఐటీయూ డిమాండ్



**ఖానాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వి.బి.జి. రాంచి బిల్లును రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పేదల కోసం ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

**కల్వకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు కోఆర్డినేటర్ డాక్టర్ దారోజు రాజు తెలిపారు. విద్యార్థులకు బి.ఏ, బి.కాం, బి.ఎస్సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థులు ఆగస్టు 7 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు అధికారిక వెబ్‌సైట్ www.brouonline.in ను చూడాలని కోరారు.



## పోచమ్మ బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాలు, మారేడుగోడలో వేణుగోపాల స్వామి కళ్యాణం, రాథోత్సవం, నాగవెల్లి మహోత్సవం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఈ వేడుకల్లో భాగమయ్యారు.





## విద్యుత్ స్తంభాల టెండర్‌పై విచారణ జరపాలని బీఎస్పీ డిమాండ్

**హుస్నాబాద్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మున్సిపాలిటీ విద్యుత్ స్తంభాల టెండర్‌పై విచారణ జరపాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలల క్రితం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు, అల్యూమినియం వైర్లు, కడసరాలకు సంబంధించి రూ.15 లక్షల టెండర్ మున్సిపాలిటీ ద్వారా కాంట్రాక్టర్‌కు అప్పగించారని, కానీ పనులు సక్రమంగా జరగలేదని ఆరోపణలు వస్తున్నాయని ఆయన తెలిపారు. కొన్ని విద్యుత్ సామాగ్రి అమ్ముకున్నట్లు, వాటర్ వర్క్స్ విభాగంలో కూడా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వెలుపుల రాజు, ఎలుగందుల శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం

**పెద్దపల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.హరీష్‌రావును పూలమాలలు, శాలువాలు, బొకేలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన సుమారు గంటపాటు అక్కడే ఉండి కార్యకర్తల శుభాకాంక్షలు స్వీకరించి, వారితో ఆప్యాయంగా ఫోటోలు దిగారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరించడం స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పరిశుభ్రత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**పెద్దపల్లి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య 6వ వార్డు కూనారం రోడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, స్థానిక ప్రజలు ఆయనకు శాలువా కప్పి స్వాగతం పలికారు.చైర్మన్ పరిశుభ్రత పనులను పరిశీలించి మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్నారని, ప్రజలు తడి--పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి అందించాలని సూచించారు.కూనారం రోడ్‌లో కొత్తగా నిర్మాణాలు జరుగుతున్న కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు వేపడతామని తెలిపారు. యుఐడిఎఫ్ నిధుల ద్వారా రూ.203.39 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అశ్విత, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానోపాధ్యాయుడి సన్మాన సభ




**మానకొండూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం ప్రధానోపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. సుదర్శనం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, మండల విద్యాధికారి రాపల్లి శ్రీనివాస్ తదితరులు సుదర్శనం గారి అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని ప్రశంసించారు.పలు వక్తలు మాట్లాడుతూ ఆయన నాయకత్వంలో అన్నారం జడ్.పి.హెచ్.ఎస్. జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలిచిందని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించారని గుర్తు చేశారు.ఈ సభకు నలుమాసు చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు భూమిక, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని సుదర్శనం గారిని ఘనంగా సన్మానించారు.

## బస్సులు సమయపాలనతో నడపాలని యూ.ఎస్.ఎఫ్.ఐ డిమాండ్

**అశ్వారావుపేట, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునేలా బస్సులు నడపాలని యూ.ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, సమయపాలనతో బస్సులు నడపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాజు, అంజి, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ వేణుధర్ రెడ్డి, డాక్టర్ రజిత రెడ్డి దంపతులకు ఘన సన్మానం

**దేవరకొండ, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా దేవరకొండ పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మరియు డాక్టర్ రజిత రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.వైద్యుల సేవలను గుర్తిస్తూ వారిని శాలువాలతో కప్పి, పూలగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు వనం మానెమ్మ అధ్యక్షత వహించగా, కార్యదర్శి సింగిరెడ్డి జ్యోత్స్న నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జోన్ చైర్‌పర్సన్ గాజుల ఉషారాణి, చార్టర్ ప్రెసిడెంట్ ఓ దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పాల్గొని వైద్యుల సేవలను కొనియాడుతూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానికులు, నాయకులు పార్వతి, మధుబాల, చేరుపల్లి జయలక్ష్మి, గాజుల రాజేష్, వనం భిక్షమయ్య తదితరులు పాల్గొని డాక్టర్ వేణుధర్ రెడ్డి, డాక్టర్ రజిత రెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు.




## మండల వైద్యాధికారిని నిస్సీ క్రిస్టినకు ఘన సన్మానం




**ఎలిగేడు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారిని డాక్టర్ నిస్సీ క్రిస్టినను ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు, ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, "సమాజంలో డాక్టర్లను ప్రాణదాతలుగా, దేవుని సమానంగా భావిస్తారు. అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ ఇస్తారు" అని అన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు సాయి ప్రశాంత్, సంఘ నాయకులు ముత్యల మల్లేశం, అడ్డగుంట రవి గౌడ్, తాటిపల్లి సతీష్ బాబు, పురుషోత్తం అజయ్ గౌడ్, సుంకనపల్లి మొగిలి, కొప్పుల శ్రీనివాస్, భోగి రాకేష్, బలంతుల సాత్విక్, నాగరాజు, బాసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం, బుద్ధ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ సంబరం




**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంబేద్కర్ యువజన సంఘం, బుద్ధ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి చెస్ పోటీలను ఈ నెల 4వ తేదీ శనివారం పట్టణ కేంద్రంలోని మానస గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య, ప్రధాన కార్యదర్శి, చెస్ కోచ్ మీసాల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధో వికాసం, ఏకాగ్రత, విశ్లేషణాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ చెస్ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. చెస్ ఆట ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మక నైపుణ్యం, పోటీతత్వం పెంపొందుతాయని అన్నారు. మండలంలోని విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘసేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఫహీం ఖాద్రి, ఎంపీడీవో జైరామ్ విజయ్, ఎంఈఓ పాండు, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## నూతన మున్సిపల్ కమిషనర్‌గా సాహితి రెడ్డి బాధ్యతల స్వీకరణ

**కొత్తూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా ఏ. సాహితి రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులతో సమావేశమై పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష నిర్వహించారు. "ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శక పరిపాలన అందించడం నా ప్రధాన లక్ష్యం" అని ఆమె తెలిపారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో పలు చోట్ల వైద్యులకు ఘన సన్మానాలు నిర్వహించారు.కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యుల సేవలను కొనియాడారు. పూర్వ విద్యార్థుల్లో వైద్యులుగా ఎదిగిన వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నాటికల ద్వారా వైద్యుల విశిష్టతను ప్రతిబింబించారు. జమ్మికుంటలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యురాలు డా. సత్యం సావిత్రిని సత్కరించారు. ఆమె అందిస్తున్న వైద్య సేవలను ప్రశంసిస్తూ శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దమ్మని రాము ఆధ్వర్యంలో వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పీలు, పీహెచ్‌సీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు. డా. సౌమ్య, డా. శిరీష, డా. సుమన్, డా. జగదీప్ తదితరులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, విద్యార్థులు, వనితా క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యుల సేవలను అభినందించారు.











## ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన

**ఖానాపూర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ మున్సిపాలిటీ 5వ వార్డులో ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.వార్డు కౌన్సిలర్ మేస పోసమ్మ, సతీష్, ఎస్ఐఆర్ సూపర్‌వైజర్ కిషన్, బి.ఎల్.ఓ పుష్పతో కలిసి ఇంటింటా ఓటర్ జాబితా మ్యాపింగ్‌ను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితాలో నమోదు కావాలని, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు నిబంధనల ప్రకారం సక్రమంగా చేయాలని సూచించారు.ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజలకు ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఉంటే అధికారులు సహకరించనున్నారని తెలిపారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## సోయా చంక్స్ ఫ్యాక్టరీపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**కరీంనగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలోని మెగా ఇండస్ట్రీస్ వి.ఎస్. బ్రాండ్ సోయా చంక్స్ తయారీ ఫ్యాక్టరీపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు.తనిఖీల్లో మానవ వినియోగానికి ఉద్దేశించిన సోయా చంక్స్ తయారీలో జంతువుల దాణా రఫ్ బ్రాన్ కలుపుతున్నట్లు గుర్తించారు. దీంతో 755 కిలోల సోయా చంక్స్, 1600 కిలోల రఫ్ బ్రాన్‌ను సీజ్ చేసి నమూనాలను ప్రభుత్వ ల్యాబ్‌కు పంపించారు.ల్యాబ్ నివేదిక ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏఆర్ఎస్ఐ శ్రీకాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అంకిత్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కానిస్టేబుల్ సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.









# అకుతోటపల్లి గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రాన్స్‌జెండర్ దుర్మరణం



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండల పరిధిలోని అకుతోటపల్లి గేట్ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ట్రాన్స్‌జెండర్ మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. స్థానికుల కథనం ప్రకారం, రోడ్డుపై వెళ్తున్న జీపును అదే దిశలో వెనుక నుంచి వస్తున్న ఆటో బలంగా ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఢీకొన్న తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న ట్రాన్స్‌జెండర్ అమ్ములు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన అమ్ములును చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్తున్న మార్గమధ్యలోనే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. ఈ ఘటనతో ప్రమాద స్థలం వద్ద విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. జీపు, ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా, పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి



**కల్వకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు."కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోంది. రైతు సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పారదర్శకంగా ముందుకు సాగుతోంది" అని మల్లు రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి



**కల్వకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డాక్టర్స్ డే సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్లో వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డికు ఘన సన్మానం జరిగింది.కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్, షేక్ ఏజాస్ పూలబొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, "వైద్యం అంటే వ్యాపారం కాదు, సేవ అని నిరూపించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి. కరోనా విపత్కర పరిస్థితుల్లో భయంతో ఆసుపత్రులు మూతపడిన రోజుల్లో ఆయన మాత్రం పీపీఈ కిట్ ధరించి ప్రతిరోజూ రోగులకు సేవలందించారు. ఆక్సిజన్, మందులు అందుబాటులో లేకపోయినా తన సొంత ఖర్చుతో తెప్పించి వందలాది ప్రాణాలను కాపాడారు" అని పేర్కొన్నారు.ఐదున్నర దశాబ్దాల వైద్య సేవా ప్రస్థానంలో కరోనా కాలం ఆయన త్యాగానికి మైలురాయిగా నిలిచిపోయిందని, ఇలాంటి వైద్యులు సమాజానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ సలీం, హాజీ, జహంగీర్, ఖాజ, నాసర్ ఖాన్, సోఫీ, నిరంజన్ పాషా, జహీర్, అవేజ్, మహిళా నాయకురాలు రెహనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి పై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలను అందించాలని, ఎంతోమంది నిరుపేదలు ప్రభుత్వ ఆసుపత్రి పై విశ్వాసంతో వైద్యం కోసం వస్తారని దృష్టిలో ఉంచుకొని వైద్యులు సేవలు అందించాలన్నారు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అధిక లాభాలు : ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**ఎలిగేడు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తన సొంత పొలం మూడు ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కూడా పాల్గొన్నారు.విజయరమణ రావు మాట్లాడుతూ, "ఎస్ఆర్ఎస్పీ డి-83, డి-86 కాలువల రాకతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. రైతులకు వరి, మొక్కజొన్నతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా నాలుగేళ్లలో ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది" అని తెలిపారు.యూరియా అధిక వినియోగం భూమి సారాన్ని తగ్గిస్తుందని రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "యూరియా బుకింగ్ యాప్‌ను పెద్దపల్లి జిల్లాలోనే మొదటిసారి ప్రవేశపెట్టాం. ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు" అని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం తక్కువ ధరకు మొక్కలు అందజేస్తోందని, అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. "సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి తక్కువ నీటితో పండే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడివేములలో సోలార్ కంపెనీని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

**గడివేముల, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గడివేముల మండలంలోని గని, ఒండుట్ల, పైభోగుల గ్రామాల పరిధిలో ఉన్న సోలార్ కంపెనీని సందర్శించారు.కంపెనీ యాజమాన్యంతో మాట్లాడుతూ, "స్థానిక పరిశ్రమలు స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకే ఉండాలి. ఉద్యోగాలు, కూలీ పనుల్లో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. రాజకీయ పార్టీల ఆధారంగా కాకుండా అర్హత కలిగిన ప్రతి స్థానిక యువకుడికి అవకాశాలు కల్పించాలి" అని డిమాండ్ చేశారు.స్థానికుల హక్కులను విస్మరించి ఇతరులకు అవకాశాలు కల్పిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గడివేముల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి: సిపిఎం



**నిడమానూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ అన్నారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. "లేబర్ కోడ్‌లు, ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ చట్టాలు---ఇవి రైతులు, కార్మికులను మరింత పేదరికంలోకి నెడుతున్నాయి" అని వారు విమర్శించారు.ప్రతి కుటుంబానికి 200 రోజులు పని, కనీసం ?600 వేతనం, రైతుల పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. "ప్రజా వ్యతిరేక చట్టాలను విరమించి, కార్మికుల హక్కులను యథావిధిగా కొనసాగించాలి" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, సిఐటియు నాయకులు, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 71వ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఎస్.బి.ఐ.గుడిపల్లి శాఖలో ఘనంగా వేడుకలు.**

**దేవరకొండ జూలై 01. (నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడిపల్లి శాఖ ఆవరణలో మేనేజర్ డిఅనిల్ , ఎస్ బి ఐ ఓ బి సిరాష్ట్ర అధ్యక్షుడు, ఏఓ నల్గొండ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ వి టి సిబ్బంది మరియు ఖాతాదారులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారులు తమ బ్యాంకింగ్ సేవలను చక్కగా వినియోగించుకోగలరు అని విజ్ఞప్తి చేశారు, ఈ ఏఐ కాలంలో స్టేట్ బ్యాంక్ అందిస్తున్న డిజిటల్ సేవలు అన్నిటిని కూడా సక్రమంగా వినియోగించుకోగలరు అని అన్నారు.



# షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భరోసా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం

**షాద్‌నగర్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహిళల భద్రత, కుటుంబ సమస్యల పరిష్కారానికి సమగ్ర సేవలు అందించేందుకు తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా సిడిఇడబ్ల్యు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ను డీసీపీ శిరీష రాఘవేందర్ బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, "గృహహింస, లైంగిక వేధింపులు, కుటుంబ కలహాలు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఎలాంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఈ సేవలను వినియోగించుకోవాలి. చట్టపరమైన సలహాలు, మానసిక పరామర్శ, కుటుంబ కౌన్సెలింగ్---ఒకే చోట అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు.షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల ప్రజలు ఈ కేంద్రం ద్వారా సేవలు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు. మహిళల భద్రత, కుటుంబ సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, పోలీసు అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్ ప్రసన్న లక్ష్మి, రిసెప్షనిస్ట్ అనితతో పాటు ఇతర సిబ్బంది కూడా హాజరయ్యారు.








# ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించిన విద్యార్థి నాయకులు



**దేవరకొండ, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండించింది.దీనికి నిరసనగా దేవరకొండ బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై విద్యార్థులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ, "విద్యార్థుల సమస్యలను ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వసూలు చేయడం అన్యాయమని, ఈ ఒత్తిడి వల్ల అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా పూర్తి ఫీజు వసూలు చేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్, జాయింట్ సెక్రటరీ యలమల హేమ సుందర్, వినయ్, నగర కార్యవర్గ సభ్యులు బిట్టు, సాయి, శివ, చరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో నూతన రేషన్ షాపు ప్రారంభం

**బోడుప్పల్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ సర్కిల్--10 పరిధిలోని ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ షాపును మేడ్చల్--మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్, బి బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం, పారదర్శక ప్రజా పంపిణీ వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అన్నారు. మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ మాట్లాడుతూ, "మా డివిజన్‌లో రేషన్ షాపు ప్రారంభం కావడం ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి: తిప్పర్తిలో సిఐటియు నిరసన



**తిప్పర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి అమల్లోకి వచ్చిన విబి గ్రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గండమళ్ళ రాములు డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో నల్ల జెండాలతో దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. "గ్రామీణ పేదలకు వందరోజుల ఉపాధి హామీ పథకం వామపక్ష పోరాటాల ఫలితం. కేంద్రం కొత్త పథకం ద్వారా రాష్ట్రాలపై భారాన్ని మోపి పేదలకు ఉపాధి లేకుండా చేస్తోంది" అని వారు ఆరోపించారు. పట్టణ ప్రాంతాలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని, కనీసం 600 వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నెం బిక్షం, కంది దామోదర్ రెడ్డి, దొంగరి వెంకన్న, పోకల శశిధర్, మాలి భార్గవి, బోల్లెద్దు నాగయ్య, వంగురి కిరణ్ ప్రసాద్, గోనె శామ్, రమేష్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్



**నాగర్‌కర్నూల్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తా వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు--ఏబీవీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జిల్లా కన్వీనర్ శాంతన్ మాట్లాడుతూ, "స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్‌లు విద్యార్థుల హక్కు. ఇవి బిక్ష కాదు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజులు వసూలు చేయడం అన్యాయం" అని అన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ముందు శాంతియుత నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని ఆయన ఖండించారు. "విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంగనమోని బంగారు బాబు, నగర సంయుక్త కార్యదర్శి శివ, విష్ణు, జీవన్, భాను, మహేష్, చెందు, సందీప్, రాకేష్ తదితర ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

**ఎలిగేడు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం మండలంలోని శివపల్లిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పూరించిన ఫారాలను వెంటనే సేకరించి, ఆలస్యం లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి" అని సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేయొద్దు..

- వెల్ఫేర్ బోర్డు ద్వారానే పథకాలు అమలు చేయాలి -- సీఐటీయూ
- జీవో నెం.12 రద్దు చేయాలని డిమాండ్..
- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని, కార్మికుల సంక్షేమానికి విఘాతం కలిగించే జీవో నెం.12ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఆమనగల్లులో కార్మికులు ఆందోళన నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డుకు చెల్లిస్తున్న సెస్ నిధులు పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, వాటిని ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లేలా చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. జీవో నెం.12ను వెంటనే రద్దు చేసి సంక్షేమ పథకాల అమలును పూర్తిగా వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సేవలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే అందించాలని పేర్కొన్నారు. సీఎస్‌సీ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, సహజ మరణ బీమా పరిహారాన్ని ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్‌లకు సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేసి అర్హులైన కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, మండల గౌరవ అధ్యక్షుడు సురేందర్, ముఖ్య సలహాదారు ముక్కరి కృష్ణయ్య, సభ్యులు జంగయ్య, చంద్రయ్య, బక్యా, రవి, రాములు, శ్రీను, ఈదన్న, అంజయ్య, సాయిలు, బాలస్వామి, లక్ష్మయ్య, శ్రీశైలం, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజలకు అత్యవసర సమయంలో ఆర్థిక చేయూత అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డ తండా ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్, సురేందర్ రెడ్డి, హరిలాల్, రాములు, నర్సింహ, నరేష్ మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ఆమనగల్లు ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆమనగల్లు ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగంపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల వ్యాపారం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి సృజనాత్మక రంగాల్లో రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి ఉంచాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తారని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- 9వ వార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్

**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు, 184వ పోలింగ్ బూత్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఫారాలను పూర్తి చేసి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, బీఎల్ఏ ఎం.ఏ. కరీం, ఎం.ఏ. రహీం, బీఎల్‌వో నరియా పాల్గొని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.





## న్యాయవాది నుంచి మేజిస్ట్రేట్‌గా.. ఏ. రాంగోపాల్‌కు ఘన సన్మానం

- ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ

**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియామకమైన కల్వకుర్తి బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఏ. రాంగోపాల్‌ను ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాదులు రాంగోపాల్‌కు పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ, న్యాయవాదిగా విశిష్ట సేవలు అందించిన ఏ. రాంగోపాల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియామకం కావడం న్యాయవాదులందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన నిష్పాక్షికంగా విధులు నిర్వహిస్తూ న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ నియామకం యువ న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సన్మానానికి స్పందించిన ఏ. రాంగోపాల్ మాట్లాడుతూ, తనపై చూపిన ఆప్యాయతకు ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు న్యాయం అందించడంలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ్ శర్మ, చిందం కృష్ణయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి మల్లేష్, గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్, క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యుడు సర్దార్ నాయక్, న్యాయవాదులు ఆంజనేయులు, రామకృష్ణ, మల్లేష్, జగన్ గౌడ్, శ్రీనివాస్, మహేశ్వర్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకతే ప్రధాన లక్ష్యం

- మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వోలు) కలిసి ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, పొరపాట్లు లేదా ఒత్తిడికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలు కూడా బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించి అవసరమైన వివరాలు, పత్రాలను గడువులోగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో శైలజ, బీఎల్ఏ కంబాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యుల సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం

**ఆమనగల్లు సీహెచ్‌సీలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు**

**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెడ్ నర్స్ ప్రసన్న ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్లు రేణుక, కృష్ణలీల, మధు, దేవేందర్, నాగమణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వైద్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ నాగరాజును శాలువాతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్లు మాట్లాడుతూ వైద్యులు అందించే సేవలు, వారి త్యాగం, అంకితభావం, మానవీయ విలువలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్ల మధ్య రోగుల ప్రాణాలను కాపాడేందుకు అవిశ్రాంతంగా సేవలందిస్తున్న వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, సేవా దృక్పథంతో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రతి వైద్యుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు ఇందిర, గోపాల్ రెడ్డి, గుజ్జరి శ్రీను, మునీరా, అంజమ్మ, ఆనంద్, నరేష్ తదితరులు పాల్గొని వైద్యులను అభినందించారు.

## ఆధ్యాత్మిక శోభతో దొడ్లపహాడ్‌లో శ్రీశ్రీశ్రీ వీర నాగమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండలం దొడ్లపహాడ్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీర నాగమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళ వాయిద్యాల నడుమ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా సాగింది. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఐకమత్యంతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుక అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా సమానంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, ఆకుతోటపల్లి ఉప సర్పంచ్ వనం విజయ్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి మహామంగళహారతి నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తి పారవశ్య వాతావరణంలో జరిగిన ఈ మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

## మిడ్తూరులో ఇంటర్ విద్యార్థినులకు శక్తి యాప్ అవగాహన

**నందికొట్కూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిడ్తూరు మండలంలోని ఇంటర్ విద్యార్థినులకు శక్తి యాప్, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్, నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం సూచనలతో శక్తి బృందం సభ్యులు మహిళా ఏఎస్ఐ నీతమ్మ, కానిస్టేబుల్ రసూల్ మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బీ.టి. శ్రీదేవి అనుమతి ఇచ్చారు. మమత, నాగమణి, అసలాం, ఏఎస్ఐ సుబ్బయ్య, జీఎంఎస్‌కేఎస్ సభ్యులు అరుణ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులకు అత్యవసర పరిస్థితుల్లో 7993485111 శక్తి హెల్ప్‌లైన్ లేదా 112 అత్యవసర సేవలు వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని వివరించారు. తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థుల ద్వారా సందేశం పంపించారు. పోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను వివరించి, విద్యార్థులు ఆకర్షణలకు లోనుకాకుండా విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లిన అనంతరం తమ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని అవగాహన కల్పించారు.



# కల్వకుర్తిలో నేడు కాంగ్రెస్ విజయోత్సవ సభ

**- భారీగా తరలిరావాలి: మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు**

**ఆమనగల్, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు బస్సు యాత్రల ముగింపు సందర్భంగా ఈనెల 2న కల్వకుర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న కాంగ్రెస్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పిలుపునిచ్చారు. బుధవారం ఆమనగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు గత నెల 2న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని జోగులాంబ ఆలయం నుంచి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో తొలి బస్సు యాత్ర ప్రారంభించామని తెలిపారు. అలాగే మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో మైసిగండి నుంచి మరో బస్సు యాత్ర నిర్వహించినట్లు చెప్పారు. ఈ రెండు యాత్రల ముగింపు సందర్భంగా కల్వకుర్తిలో భారీ విజయోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య



నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని గుర్రం కేశవులు కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జగన్ కృష్ణ నాయక్, కాలే మల్లయ్య, ఫరీద్, హలీం, బలరాం, శ్రీను నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు



**నందికొట్కూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలోని సహకార సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై సహకార సంఘం జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రైతుల అభివృద్ధే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం. సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. నందికొట్కూరులో 11 సహకార సంఘాలు ఉన్నాయి. వీటి ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు సేవలు పారదర్శకంగా అందించాలి" అని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మహిళా సాధికారత, సూక్ష్మ పరిశ్రమల్లో సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీ రుణాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "రైతులకు అండగా నిలిచి, వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సొసైటీ చైర్మన్లు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.



## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా దంత వైద్యుడు కండె నిశాంక్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్, జూలై 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ కండె నిశాంక్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అమూల్యమైందని, సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కండె నిశాంక్ సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. వైద్య వృత్తిని సేవా దృక్పథంతో కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, లయన్స్ క్లబ్ నిర్వాహకులు కండె సత్యనారాయణ, కండె ఓంకారం, జూలూరి లింగయ్య, జూలూరి రమేష్, గంప శ్రీను, బండల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొని డాక్టర్ నిశాంక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## అంగనవాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలోని అంగనవాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తనిఖీ చేశారు. కేంద్రంలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, స్టాక్ రిజిస్టర్ ఎంట్రీలను పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న ఆహారం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తరువాత గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలు డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన, "డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతాం" అని హామీ ఇచ్చారు.

## రైతులకు డి.ఎ.పి ఎరువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా, డి.ఎ.పి ఎరువులను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సరిపడా ఎరువులు అందిస్తాం. డి.ఎ.పి ఎరువు నత్రజని, భాస్వరం కలిగిన సంక్లిష్ట ఎరువు. ఇది మొక్కల పెరుగుదలకు, వేర్ల అభివృద్ధికి సహాయపడుతుంది" అని వివరించారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, మల్లారెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్లు, రైతులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





## బన్నూరు నాగిరెడ్డి అంత్యక్రియలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

**నందికొట్కూరు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిడుతూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, దివంగత బన్నూరు నాగిరెడ్డి తాత అంత్యక్రియల్లో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, యువనాయకుడు ఎక్కలదేవి చంద్రమౌళి పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

## కాలనీల అభివృద్ధే లక్ష్యం.. ఈవినింగ్ వాక్‌లో పత్య నాయక్



**ఆమనగల్లు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ బుధవారం సాయంత్రం ఈవినింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించి స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి, ప్రాధాన్యత ఆధారంగా పరిష్కార చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అధికారులకు సూచించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొని కాలనీల్లో సమస్యలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. స్థానికులు విమలమ్మ, అంజి, చంటి, సురేష్ గౌడ్, సువాసిని, కిరణ్‌తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### కమర్షియల్ గ్యాస్ వినియోగదారులకు ఊరట..


# భారీగా తగ్గిన సిలిండర్ ధర

వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ ను వినియోగించే వారికి చమురు కంపెనీలు (రాఅశ్రీ జశీఎజూఖఅఱవం) ఊరట కల్పించాయి. 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ (బ్రా+ ఎఎశ్రీఱఅఎవతీ జూతీఱషవ) ధరను భారీగా తగ్గించాయి. ఈ ఏడాది వాణిజ్య సిలిండర్ (జశీఎవతీఎఱశ్రీ జఎశ్రీఱఅఎవతీ) ధర తగ్గడం ఇదే మొదటిసారి. ఇవాళ్టి నుంచే ఈ కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్‌పై రూ.183.50 మేర ధర తగ్గింది. దాంతో అక్కడ సిలిండర్ ధర రూ.3,113.50 నుంచి రూ.2,930 కి చేరింది. కోల్‌కతాలో రూ.174 తగ్గడంతో ధర రూ.3,081.50కి, చండీగఢ్‌లో రూ.181.50 తగ్గింపుతో రూ.2,954.50కి, పట్నాలో రూ.173 తగ్గింపుతో రూ.3,227కి ధరలు దిగివచ్చాయి. అదేవిధంగా హైదరాబాద్‌లో రూ.176 తగ్గి సిలిండర్ ధర రూ.3,191కి చేరింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడమే ఈ ధరల తగ్గింపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని 60 రోజులపాటు పొడిగించడంతో చమురు ధరలు దిగివచ్చాయి. దాంతోపాటు ప్రపంచంలోని 20 శాతం చమురు రవాణా జరిగే హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలపై ఒత్తిడి తగ్గింది. అయితే, గృహ వినియోగదారులకు మాత్రం ఈసారి కూడా ఎలాంటి శుభవార్త అందలేదు. 14.2 కేజీల డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ఢిల్లీలో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.942, కోల్‌కతాలో రూ.968, ముంబైలో రూ.941.50, చెన్నైలో రూ.957.50, హైదరాబాద్‌లో రూ.994 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.



# రెండోరోజూ నష్టాల్లో సూచీలు

ముంబై, జూన్ 30 : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పలు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరిగే చర్చలపై అనిశ్చితి నెలకొనడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చింది. ఒక దశలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 249.70 పాయింట్లు కోల్పోయి 76,478.67 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 80.50 పాయింట్లు కోల్పోయి 23,865.75 వద్ద స్థిరపడింది. దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం మార్కెట్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఐటీసీ, హెచ్‌యూఎల్ షేర్లు భారీగా నష్టపోయాయి. కానీ, మారుతి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు దిద్దుబాటునకు గురయ్యాయని, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ ట్రెండింగ్‌ను మరింత నష్టాల్లోకి నెట్టాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా ఐటీ సూచీ అత్యధికంగా 2.62 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్, యుటిలిటీ, ప్రైవేట్ బ్యాంకింగ్ రంగ సూచీ నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ, రియల్టీ, సర్వీసెస్, కన్స్యూమర్ డ్యూరబుల్, హెల్త్‌కేర్, క్యాపిటల్ గూడ్స్, కమోడిటీస్ రంగ సూచీలు లాభాల్లోకి వచ్చాయి.






## టాటా సియారా ఈవీ..

## ప్రారంభ ధర రూ.18.79 లక్షలు

న్యూఢిల్లీ, జూన్ 30 : ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ దేశీయ మార్కెట్‌కు మరో ఈవీ మాడల్‌ను తీసుకొచ్చింది. సియారీ ఈవీ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ రు ప్రారంభ ధరను రూ.18.79 లక్షలుగా నిర్ణయించిన సంస్థ..గరిష్ఠంగా రూ.24.79 లక్షలుగా నిర్ణయించింది. బుకింగ్‌లు ప్రారంభించిన సంస్థ..జూలై 15 నుంచి డెలివరీ చేయనున్నట్టు ప్రకటించింది. కేవలం 5.8 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. 75 కిలోవాట్ల బ్యాటరీ సింగిల్ చార్జింగ్‌తో 665 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. అలాగే 63 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 565 కిలోమీటర్లకు పైగా మైలేజీ ఇవ్వనున్నది. కారుతోటే యూపీఐ చెల్లింపులు జరుపడంతోపాటు ఎయిర్‌కన్సోల్ గేమింగ్, ఈవీ రూట్ ప్లాన్ కూడా చేసుకోవచ్చునని తెలిపింది.

# వెండి పరుగులు

న్యూఢిల్లీ, జూన్ 30 : గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన వెండి ధరలు ఒక్కసారిగా భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.6 వేలు ఎగబాకి రూ.2.30 లక్షలకు చేరుకున్నది. కానీ, బంగారం ధరలు మరింత తగ్గాయి. డిమాండ్ పడిపోవంతో న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.800 తగ్గి రూ.1,45,800కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,46,600 గా ఉన్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.




# స్పోర్ట్స్






## వింబుల్డన్ సింగిల్స్‌లో ఓడిన సెరీనా విలియమ్స్

లండన్: 44 ఏళ్ల వయసులో సెరీనా విలియమ్స్(రావతీవఋ ఔఱశ్రీశ్రీఝఎం).. వింబుల్డన్‌లో రీ-ఎంట్రీ ఇచ్చింది. వైల్డ్‌కార్డు ఎంట్రీతో టోర్నీలో ఆడిన మాజీ చాంపియన్.. మంగళవారం తొలి రౌండ్‌లోనే ఓటమి చవిచూసింది. 23 గ్రాండ్ స్లామ్ టోర్నీలు గెలిచిన సెరీనా.. తొలి రౌండ్‌లో 20 ఏళ్ల ఆస్ట్రేలియా ప్లేయర్ మాయా జాయింట్ చేతిలో 6-3, 6-7 (6), 6-3 స్కోరు తేడాతో పరాజయాన్ని చవిచూసింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత మళ్లీ వింబుల్డన్‌లో సెరీనా అడుగుపెట్టింది. ఏదైనా అద్భుతం చేస్తుందో ఏమో అని ఆమె అభిమానాలు ఎదురుచూశారు. భర్త , ఇద్దరు పిల్లలు కూడా ఆ మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. కానీ అనూహ్య రీతిలో సింగిల్స్ మ్యాచ్‌లో సెరీనా విలియమ్స్ ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. తన కన్నా సగం వయసున్న ఆస్ట్రేలియా ప్లేయర్ మాయాతో కొంత వరకు ధీటుగానే పోరాడింది. సర్వీసును దాదాపు 129 మీటర్ల వేగంతో కొట్టింది. గ్రౌండ్ స్ట్రోక్స్ కూడా సెరీనా బాగానే ఆడింది. కానీ ప్రత్యర్థి మాయా.. సెరీనాను పరుగెత్తించింది. వింబుల్డన్‌లో మళ్లీ ఆడడం ఆనందంగా ఉందని, మళ్లీ వస్తానా రానో అనుకున్నట్లు చెప్పింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియాతో సెరీనా మీటింగ్ కాలేదని వింబుల్డన్ నిర్వాహకులు తెలిపారు.

# వర్షం కారణంగా మ్యాచ్ రద్దు..



చెస్టర్-లీ-స్ట్రీట్ వేదికగా ఇంగ్లండ్, భారత్ మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్‌ను వర్షం కారణంగా రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. టీమిండియా ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం జోరందుకున్న వర్షం ఎంతకీ తెరిపినివ్వకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు తెలిపారు. అయితే చెస్టర్-లీ-స్ట్రీట్ వేదికగా భారత్ ఆడిన మూడు మ్యాచ్‌లు కూడా వర్షం కారణంగా రద్దవ్వడం ఇక్కడ చెప్పుకోదగ్గ అంశం. ఈ వేదిక టీమిండియాకు అంతగా కలసిరాలేదు. 2002లో తొలిసారి ఈ వేదికలో భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన వన్డే మ్యాచ్ వర్షార్ప ణమైంది. ఆ తర్వాత 2011లో మరోసారి ఇరుజట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయ్యింది. తాజాగా మూడోసారి అదే ఫలితం పునరావృతం కావడం గమనార్హం. ఇక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (59), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 68) అర్ధసెంచరీలతో రాణించారు. ఆఖర్లో శివమ్ దూబే (21 బంతుల్లో 42 నాటౌట్) పవర్‌హిట్టింగ్‌తో టీమిండియా భారీ స్కోరు చేయగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహ్మూద్ 3 వికెట్లు తీయగా, ఆదిల్ రషీద్, సామ్ కరన్‌లు చెరో వికెట్ పడగొట్టారు. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ మాంచెస్టర్ వేదికగా జరగనుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ సంజూ శాంసన్ ఒక్క పరుగు చేసి ఔటయ్యాడు. ఆ వెంటనే ఇషాన్ కిషన్ దురదృష్టవశాత్తూ రనౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో భారత్ 6 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో అభిషేక్, శ్రేయస్‌లు కలిసి భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈ ఇద్దరు మూడో వికెట్‌కు 82 పరుగులు జోడించిన తర్వాత అభిషేక్ శర్మ వెనుదిరిగాడు. అప్పటివరకు స్లోగా ఆడిన అయ్యర్ వేగం పెంచాడు. ఈ దశలో 38 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాడు. అయితే స్కోరును పెంచే క్రమంలో అయ్యర్ ఔటైనప్పటికీ ఫినిషర్ రోల్‌కు న్యాయం చేస్తూ శివమ్ దూబే సిక్సర్లతో విరుచుకుపడడంతో టీమిండియా 180 పరుగుల మార్క్‌ను దాటింది.

## ఎలిగేడు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఎలిగేడు, జూలై 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బోడిగె శివకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షురాలిగా పుల్వాల మంగ, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల సౌజన్య--అనిల్, కోశాధికారిగా బైరి మల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బోడిగె శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లతో సమన్వయంతో పనిచేస్తూ స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం. ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణతో పాటు బాధ్యతల నిర్వహణలో పరస్పర సహకారంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు కొత్తిరెడ్డి బాపురెడ్డి, గోసిక రవీందర్, బాబు, తీట్ల విద్యాలత--విజయ్, మేచినేని అండాలు, ముత్కల రమ్య--అనిల్, మారం రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న మండల ఉప సర్పంచ్ లు